# సిటీ జోన్









కిషోర్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న అధికారులు

## రైల్వే టెక్నికల్ సూపర్‌వైజర్‌ల సమస్యలు పరిష్కరించాలి

రైల్వే స్టేషన్, అక్టోబర్ 19 (ఆన్‌లైన్): రైల్వే టెక్నికల్ సూపర్‌వైజర్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఇండియన్ రైల్వేస్ టెక్నికల్ సూపర్‌వైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.కిషోర్ డిమాండ్ చేశారు. అసోసియేషన్ దేశ వ్యాప్తంగా చేస్తున్న నిరసనలో భాగంగా రైల్వే ఎలక్ట్రికల్ లోకో షెడ్‌లో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ రైల్వే టెక్నీషియన్ సూపర్‌వైజర్‌లకు జీత భత్యాలలో, పదోన్నతులలో అన్యాయం జరుగుతోందన్నారు. ఓపెన్‌లైన్, లోకో షెడ్‌లలో ఎస్ఎస్‌సి, జెఇ స్థాయి అధికారులు విపత్కరమైన పరిస్థితులలో పని చేస్తున్నారని, వారికి ప్రత్యేకంగా అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అధికారులు ఎ.సాయిరామ్, పిఎస్ఎన్ మూర్తి, పి.వి.రమణ, జి.రాజేంద్రప్రసాద్, హరినాధబాబు పాల్గొన్నారు.